06ATP27_06ATP27.qxd 12-03-2023 PM 10:27 Page 1



# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వ సిద్ధం..!

**-నేటి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**-ఉరవకొండలో ఏర్పాట్లకు పర్యవేక్షించిన తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్**



ఎన్నికల సామాగ్రితో పోలింగ్ స్టేషన్లకు చేరుకొంటున్న ఎన్నికల సిబ్బంది

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎన్నికల కోసం ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండల కేంద్రాల్లో 11 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇందులో పట్టభద్రులకు 6, ఉపాధ్యాయులకు 5 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నియోజకవర్గంలో 5,433 మంది పట్టభద్రుల ఓటర్లు, 295 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఉరవకొండలో పట్టభద్రుల కోసం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకాగా 2,093 మంది, ఉపాధ్యాయుల కోసం ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకాగా 187 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కూడేరు మండలంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు చెరో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటుకాగా 833 మంది పట్టభద్రులు, 13 మంది ఉపాధ్యాయులు, బెలుగుప్ప మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకాగా 752 మంది పట్టభద్రులు, 31 మంది ఉపాధ్యాయులు, విడపనకల్లు మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకాగా 715 మంది పట్టభద్రులు, 16 మంది ఉపాధ్యాయులు, వజ్రకరూరు మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకాగా 1,040 మంది పట్టభద్రులు, 48 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బారీ కేడింగ్ చేయించిన అధికారులు ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా ఉరవకొండ తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్, సిబ్బందితో కలిసి ఉరవకొండలో ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించి ఎన్నికల సిబ్బందికు పలు సూచనలు చేశారు.

# సమస్యలు పరిష్కరించకుంటే 17 నుండి కార్మికుల నిరవధిక సమ్మె

**-విలేఖరుల సమావేశంలో సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు**



విలేఖరులతో మాట్లాడుతున్న సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాత వార్త :** ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈనెల 17వ తేదీ నుండి సీఐటీయు ఆధ్వర్యంలో శ్రీరామిరెడ్డి, శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఈ విషయమై అధికారులకు రెండు సార్లు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సీఐటీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.ఓబులు స్పష్టం చేశారు. ఆదివారం కూడేరు మండలం పీఏబీఆర్‌లో శ్రీరామిరెడ్డి కార్మికులతో ప్రత్యేక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మికులు సమ్మెలోకి వెళితే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాల పరిధిలో 5 మున్సిపాలిటీలు, 1,249 గ్రామాలకు పూర్తిగా నీటి సరఫరా నిలిచిపోతుందన్నారు. శ్రీరామిరెడి , శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకాల పరిధిలో 1,249 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరికి గత రెండు నెలల నుండి వేతనాలులేక కుటుంబ పోషణ భారమైందన్నారు. ప్రతినెలా 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సమస్యలు పరిష్కరించాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లకు విన్నవిస్తుంటే స్పందన లేదన్నారు. కాంట్రాక్టర్లు ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించలేదని తాము ఏమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారన్నారు. గత్యంతరంలేని పరిస్థితుల్లోనే ఉగాది పండుగ పూట పస్తులుండలేకనే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం యూనియన్ కార్మికులు నాగరాజు, ఎర్రిస్వామి, రామాంజినేయులు, వన్నూరుస్వామి, కొండారెడ్డి, నాగరాజు, రాము, ప్రభాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా తిప్పేస్వామి ఉత్సవం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అగళి, మార్చి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో తిప్పేస్వామి దేవుని ఉత్సవం ఘనంగా జరిగింది. కర్ణాటక రాష్ట్రంలోని నాయకన హట్టిలో వెలిసిన తిప్పేస్వామికి ఈ నెలలో వేడుకలు జరపడం ఆనవాయితీ. అందులో భాగంగా పండితారాధ్య ఆధ్వర్యంలో నాయకన హట్టి తిప్పేస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. వేదాలను వేద పండితులతో మంత్రాలను చదివించిన అనంతరం, మహా మంగళ హారతి, పంచామృతాభిషేకాలను నిర్వహించారు. ఈ ఉత్సవంలో ప్రత్యేకత ఏమిటంటే నాయకుని హట్టి తిప్పేస్వామికి కొబ్బరిని కాల్చడం ఆనవాయితీ. ఈ పూజలకు హాజరైన భక్తులు కొబ్బరిని తెచ్చి కాల్చిన అనంతరం అందులోని నల్లటి భూదిని నుదుటిపై ధరిస్తారు. అలా ధరిస్తే అన్ని మంచి జరుగుతాయని నమ్మకం. పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# పోలింగ్‌బూతును పరిశీలించిన ఆర్డీఓ



పోలింగ్‌బూతును పరిశీలిస్తున్న ఆర్డీఓ

**గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త :** పశ్చిమరాయలసీమ పట్టణభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల దృష్ట్యా సోమవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర పోలింగ్ బూతును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా 3500 మంది పట్టభద్రులు వుండగా ఉపాధ్యాయ ఓటర్లు 280 మంది వున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగు పోలింగ్ బూతులు, మోడల్‌స్కూల్‌లో ఉపాధ్యాయుల కొరకు మరొక బూతు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, విఆర్ఎలు పాల్గొన్నారు.

# పెచ్చులూడిపడి ప్రయాణికునికి గాయాలు

**గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త**

గుత్తి ఆర్టీసి బస్టాండ్‌లో ఆదివారం పైకప్పు పెచ్చులూడిపడడంతో ఓ ప్రయాణికుడు గాయపడ్డాడు. యాడికి మండలం కేశవరాయునిపేట గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి అనే వ్యక్తి బస్టాండ్‌లోని టాయిలెట్స్‌లోకి బహిర్భూమికి వెళుతుండగా పైకప్పు పెచ్చులూడి తలపై పడడంతో గాయాలపాలయ్యాడు. బాధితున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఉప్పర కులస్తులు నమ్మకానికి మారుపేరు

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణప్ప**

**పావగడ, మార్చి 12 ప్రభాతవార్త :** ఉప్పర కులస్తులు నమ్మకానికి మారుపేరని, స్వాభిమానం, కల వారిని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణప్ప పేర్కొన్నారు. ఆదివారం నవనిధి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పావగడ తాలకా శ్రీ భగీరథ, ఉప్పర సంఘం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన ఉప్పర సామాజిక వర్గాన్ని జనరల్ కేటగిరిలో చేర్చడం బాధాకరమైన విషయం అన్నారు. వారు చాలా స్వాభిమానులని ఇంత వరకు తమ సామాజిక వర్గం కోసం ఏ పని అడగలేదన్నారు. తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. కానీ తమ సామాజిక వర్గానికి ఇంత వరకు ఏమి అడగలేదన్నారు. దీన్ని గుర్తించి ఉప్పర కులస్తులకు సముదాయ నిర్మాణం కోసం మున్సిపాలిటీలో 47 : 55 విస్తీర్ణం గల స్థఆన్ని కేటాయించారు. ఇదే సందర్భంగా సముదాయ నిర్మాణం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేశారు. సముదాయ నిర్మాణం కోసం త్వరలోనే పనులను ప్రారంభించాలని సూచించారు. మాజీ జడ్పి మెంబర్ హెచ్‌వి వెంకటేష్ మాట్లాడుతూ.. అన్ని వేళలా అన్ని రకాలుగా ఉప్పర సామాజిక వర్గం అభివృద్ధి కోసం సమాచారాని ్న అందిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, కౌన్సిలర్లు రాజేష్, ఉప్పర సంఘం నాయకులు కనికలబండ అనిల్, అక్కులప్ప, కృష్ణప్ప, అశ్వర్థప్ప పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**పెనుకొండ, మార్చి 12 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న హెచ్ఎం

**అగళి, మార్చి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మధూడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి లోకేష్ (15) ఈతకు వెళ్లి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప, ఉపాధ్యాయ బృందం విద్యార్థి మృతికిన నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు మ1తి చెందిన విద్యార్థి తల్లికి తమ వంతుగా 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

# వెనుకబడిన సామాజిక వర్గాల అభివృద్ధి నా ధ్యేయం

**- ఎమ్మెల్యే వెంకట రమణప్ప**



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పావగడ, మార్చి 12 ప్రభాతవార్త :** సవాజంలో అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలను గుర్తించి వాటి అభివృద్ధి కోసం కృషి చేయడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంకరమణప్ప పేర్కొన్నారు. ఆదివారం పట్టణ సమీపంలోని వెంకటాపురం రోడ్డు సమీపంలో అఖండ కర్ణాటక బుడబుడక సమాజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమాజంలో పాల్గొని మాట్లాడుతూ.. బుడబుడక సామాజిక వర్గం ప్రజలు ఊరూరు తిరుగుతూ జీవనం కొనసాగిస్తారని దీనితో వారికి సరైన సౌకర్యాలు కూడా అందక అత్యంత వెనుకబడిపోయారన్నారు. తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించుకునే పరిస్థితులు కూడా ఉండన్నారు. ఇటువంటి వారిని గుర్తించి వీరికి అన్నివిధాలుగా అభివృద్ధిచెందడానికి తోడ్పడి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. నియోజకవర్గంలోని బుడబుడక కులస్తులను ఒకే చోట ఇళ్ల నిర్మాణానికి నివాసాలను మంజూరుచేయించి ఇళ్లనుకూడా నిర్మించి ఇస్తామన్నారు. వారు వేసుకున్న గుడిసెల చోట త్వరలోనే బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. ఒకే చోట ఉండి పిల్లలను విద్యా వంతులను చేయాలని అప్పుడే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతారని సూచించారు. మాజీ జడ్పి మెంబర్ కాంగ్రెస్‌పార్టీ టికెట్ ఆకాంక్షి హెచ్‌వి.వెంకటేష్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నూతన పథకాలను ప్రవేశ పెడుతుందని రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 2వేలు, ప్రతి ఒక్కరికి 10 కెజిల బియ్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పర్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్‌బాబు, మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు వేలు రాజు, ఫజులుల్లా, కౌన్సిలర్లు రాజేష్, ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చక్కరరెడ్డి, గ్యాస్ నారాయణప్ప, బుడబుడకల రామన్న పాల్గొన్నారు.

# జిల్లా వాల్మీకి విద్యాభివృద్ధి సంఘం అధ్యక్షుడిగా రాంప్రసాద్ ఎన్నిక

**బళ్లారి, మార్చి12, ప్రభాతవార్త ;** బళ్లారి జిల్లా వాల్మీకి నాయకుల విద్యాభివృద్ధి సంఘానికి నూతన అధ్యక్షుడిగా బి.రాంప్రసాద్ ఎన్నికయ్యారు. సంఘం కార్యాలయంలో జరిగిన పదాధికారుల ఎన్నికల్లో బి.రాంప్రసాద్ అధిక ఓట్లు సాధించి అధ్యక్షుడిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా బి.ఆర్.ఎల్.శీన, జయరామ్, ప్రధాన కార్యదర్శి పరశురాముడు, కోశాధికారి గౌరయ్య, సహ కార్యదర్శి హెచ్.విజయ్‌కుమార్, డైరెక్టర్‌లు హెచ్.రాము, వి.ఎన్.శ్రీనాథ్, డి.నాగరాజ్, జె.గాదిలింగప్ప, బి.భీమన్న, హెచ్.సత్యనారాయణ, వి.కె.బసప్ప, కె.కర్రెప్ప, బి.రుద్రప్ప, రఘునందన్, కె.వెంకటస్వామి, డి.సిద్ధయ్య, హెచ్.సత్యనారాయణ, బి.గోపాల్, టి.రామన్న తదితర సంఘం డైరెక్టర్‌లకు బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర హాజరై అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్‌లు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, సామాజికసేవా కార్యక్రమాల్లో ఇతర సంఘాల కన్నా ముందంజలో ఉండి వాల్మీకి విద్యాభివృద్ధి సంఘం ఆదర్శంగా ఉండేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉత్తమ రీతిలో కార్యం నిర్వహించేందుకు ఉత్సాహంగా పని చేయాలని చెప్పారు. నూతన పదాధికారులకు ఎమ్మెల్యే నాగేంద్ర శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



రాంప్రసాద్‌ను అభినందిస్తున్నప్పటి దృశ్యం

# తవ్వుకునోడికి తవ్వుకున్నంత

**- రెచ్చి పోతున్న ఇసుకాసురులు - గోరంత అనుమతులు, కొండంత తరలింపు**

**- ట్రాక్టర్‌లోడ్ రూ.7 నుంచి 11 వేలు - మామూల్ల మత్తులో అధికారులు**





పట్టపగలే ట్రాక్టర్ ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులు

**మడకశిర టౌన్, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. యధేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలను కొనసాగిస్తున్నారు. అనుమతులకు అడ్డగోలుగా ఇసుకను తవ్వేస్తున్నారు. ట్రాక్టర్, పరిమితికి మించి ఇసుకను తరలించి పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి పట్టణాలకు ఇసుకను తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక మాఫియా తమ అక్రమ దందాతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా వాగులు, వంకలు, కాలువలు, చెరువులను నిర్జీవం చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక తవ్వకాలు మొదలు అమ్మకాల దాకా ప్రతి దశలో ముడుపులు అందడంతోనే యంత్రాంగం మౌనంగా ఉంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో ట్రాక్టర్ లోడ్ ఇసుకను రూ.7-11 వేల దాకా తీసుకుంటూ లక్షల రూపాయలు కూడబెట్టుకుంటున్నారు. వంకలో ఇసుకను ఇసుకాసురుల పాలిట కాసుల వర్షం కురిపిస్తోంది. మడకశిర మండల పరిధిలోని జిల్లడగుంట, హరే సముద్రం, మనూరు, తదితర ప్రాంతాల్లోని వాగులు, వంకల్లో ఇసుకను పట్టపగలే కూలీల సాయంతో ట్రాక్టర్‌కు లోడేస్తున్నారు. పట్టపగలే వంకలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపన పోలేదు. దీంతో ఇసుకాసురుల ఆగడాలు మితిమీరుతున్నాయి. వాగులో ఇసుకను ట్రాక్టర్లకు ఎక్కించి తరలిస్తు ఉండడంతో నిరుపేదలకు అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. లోడు ధర సుమారు 7 వేలకుపైగా ఇసుకను విక్రయిస్తున్నారు. మండలంలోని ఇసుకాసురుల ఆగడాలు అధికమయ్యాయి. తెల్లవారు జామున 4 గటల నుంచే ఇసుక తరలిస్తున్నారు. గత ఏడాది స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు, ఎంపిడిఓ, ఎస్సై ఇసుక ట్రాక్టర్ల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఒక్కో ట్రాక్టర్ రోజూ రెండు లోడ్లు కంటే ఎక్కువ ఇసుకను తరలించరాదని ఆదేశాలు జారీచేశారు. ఇసుక తరలించేందుకు తహశీల్దారు, ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శి సంతకాలతో కూడిన అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఈ ఆదేశాలు గాలిలో కలిసి పోయాయి. అధికారుల అనుమతి లేకుండానే ఇష్టా రాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారని పలువురు వాపోతున్నారు. అధికార పార్టీ నాయకుల నుంచి అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి ఇసుకను తరలిస్తున్నారని సమాచారం. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇసుకాసురులకు అధికారులు అండ దండలు ఉండడంతో వారి ఆటలు సాగుతున్నాయి. నిబంధనలు పాటించాల్సిన అధికారులే ఇలా చేయడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అతి తక్కువ కాలంలోనే వైఎస్సార్సీపీ దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందింది

**-13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీ జండాను ఎగురవేస్తున్న వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు మూలగిరిపల్లి ఓబన్న

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త**

అతి తక్కువ కాలంలోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిందని ఇప్పుడు పార్లమెంట్‌లో కాంగ్రెస్ తరువాత అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని 10వ వార్డులోగల తన క్యాంప్ కార్యాలయంవద్ద ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ సీనియర్ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న పార్టీ జండా ఎగురవేయగా మరో సీనియర్ నాయకుడు, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను మొక్కగా ఉన్నపుడే చిదిమివేయాలని ఎందరో ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌పై తప్పుడు కేసులు పెట్టి వేదింపులకు గురి చేశారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలో పేదప్రజలు, రాష్ట్ర అభ్యున్నతే లక్ష్యంగా నేడు పాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పార్టీ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు, ఎంపీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కురుబ గోవిందు, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, యం.పెద్దక్క, కో ఆప్షన్ మెంబర్ పామిడి సలీమ్, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, గురికాల ఓబులమ్మ, రేణుకమ్మ, వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యుడు మీరాన్‌బాషా, పీఏసీఎస్ డైరెక్టర్ బాళ్ల ప్రసాద్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, నాయకులు ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, బి.ఆసీఫ్, బుక్కిట్ల క్రిష్ణమూర్తి, యం.ఎర్రిస్వామి, వడ్డే భీమేష్‌బాబు, వడ్డే ఆంజినేయులు, వేమయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత



కుక్కలదాడిలో గొర్రెలు మృతి చెందిన దృశ్యం

**గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం మాంసంవ్యాపారులకు చెందిన కలందొడ్డిలో కుక్కలుదాడి చేయడంతో 8 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. అన్వర్, మహమ్మద్, కాశీం అనే వ్యక్తులకు చెందిన గొర్రెలు మృతి చెందాయి. దీంతో దాదాపు లక్ష రూపాయల మేర నష్టం సంభవించిందని బాధితులు వాపోయారు. కుక్కలను నివారించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

**రొద్దం, మార్చి 12 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ సీపీ పార్టీ ఆవిర్భవించి 12వ వసంతంలోకి అడుగెడుతున్న సందర్భంగా రొద్దం మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సీపీ ఎంపిపి చంద్రశేఖర్, బి. నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, రాజారెడ్డి, ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, కె.పి శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ పి. రూప యంపిటిసిలు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ఆర్‌చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగన్ నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు

**గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త :** పట్టణంలోని జెండావీధిలో ఆదివారం కుక్కల దాడిలో ఇరువురు గాయాలపాలయ్యారు. నడుచుకుంటూ వెళుతుండగా బ్రిటీష్, దౌలా అనే ఇరువురిని కుక్కలు వెంబడించి గాయపరిచాయి. దీంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కాలంలో కుక్కలబారినపడి ప్రజలు ఆసుపత్రిపాలు కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలబెడదను నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 10 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

**- రూ. 58వేలా 140 నగదు స్వాదీనం**

**రొద్దం, మార్చి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్ ఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన కుంటిమారుతి కంపుచెట్లలో ఆడిస్తున్నట్లు ఎస్ఐ నాగస్వామికి సమాచారం అందడంతో సిబ్బందితో హుటా హుటినా వెళ్లి పేకాట ఆడుతున్న 10 మంది ప్యాకాట రాయుళ్లను అరెస్టు చేసారు అలాగే పేకాట ఆడిస్తున్న కుంటి మారుతికూడా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రూ. 58140 నగదును స్వాధీనంచేసుకున్నట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

# ఆమిద్యాలలో 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**- కళ్యాణదుర్గంకు ఓమ్ని వాహనంలో తరలిస్తున్న వైనం**

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాతార్త**

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన (రాయితీ) బియ్యం 8 క్వింటాళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ తెలిపారు. గ్రామంలో ప్రజల నుండి కొనగోలు చేసిన బియ్యాన్ని ఓమ్ని వాహనంలో కళ్యాణదుర్గంకు తరలిస్తుండగా కచ్చితమైన సమాచారంతో గ్రామానికి చేరుకొని వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బియ్యం యజమాని కళ్యాణదుర్గంకు చెందిన రామాంజినేయులుతోపాటు వాహనం డ్రైవర్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పట్టుబడ్డ బియ్యాన్ని రెవిన్యూ అధికారులకు అప్పగిస్తామన్నారు.

# వైఎస్సార్‌సీపిను ఓడించాలని ప్రతిపక్షాల కుట్రలు, మోసపూరిత విధానాలు..!

**-విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను ఓడించడానికి టీడీపీ ఇతర ప్రతిపక్ష పార్టీలు నేడు కుట్రలు, మోసపూరిత విధానాలు, అనైతిక మద్దతులతో ముందుకెళుతున్నాయని ప్రజలు వాటిని తిరస్కరించి సామాజిక న్యాయం పాటిస్తున్న వైఎస్సార్‌సీ మద్దతుదారులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ పార్టీకు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.రామకృష్ణ టీడీపీ స్థానిక నాయకులు పిలిస్తే వారి కార్యాలయానికి వెళ్లడం చూస్తే తన స్థాయిని తానే తగ్గించుకున్నట్లు ఉందని ఆయన హుందాగా వ్యవహరించాలని సూచించారు. 2,3 సంవత్సరాల క్రితం వరకు శాసన మండలిలో ప్రతిపక్ష టీడీపీకు మండలిలో మెజార్టీ ఉండగా మండలి వేదికగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకొంటూ, శాసన సభలో తీర్మాణం చేసిన అంశాలను మండలిలో వ్యతిరేకిస్తూ వచ్చారన్నారు. ముఖ్యంగా 3 రాజధానులు, అధికార వికేంద్రీకరణ లాంటి కీలక బిల్లులకు వ్యతిరేకంగా నారా లోకేష్ సహా టీడీపీ ఎమ్మెల్సీలు మండలిలో సైందవ పాత్ర పోషించారన్నారు. దీంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ శాసన మండలిను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. సోమవారం జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులైన వెన్నపూస రవీంద్రరెడ్డి, రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పార్టీ పట్టణ అధ్యక్షులు సి.ఓబులేసు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, ఎంటీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, సీనియర్ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

**అమరాపురం, మార్చి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాలుకూరు గ్రామం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డీలర్ శ్రీనివాస్ మనవుడి నామకరణ మహోత్సవానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు మంజునాథ్, మండల కన్వీనర్ గణేష్, విద్యాసాగర్, మాజీ డీలర్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

